నిరసనలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

లోన్ యాప్‌లతో.. ప్రాణాల మీదకు...

- బెదిరింపులకు పాల్పడుతున్న నిర్వాహకులు - ఆత్మహత్యలకు దారి తీస్తున్న వైనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సాంకేతికత కొన్ని సందర్భాల్లో దారి తప్పుతోంది. అరచేతిలోనే అన్నీ చూపిస్తున్న మొబైల్ టెక్నాలజీ అదే చేత్తో ప్రజల ప్రాణాలను కూడా బలి తీసుకుంటోంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని లోన్ యాప్ నిర్వాహకులు చెలరేగిపోతున్నారు, వారి వలలో పడి రుణాలు తీసుకున్న అమాయకులు తిరిగి చెల్లించలేనప్పుడు వారి వేధింపులు తాళలేక తనువు చాలిస్తున్నారు. ఇటు వంటి సంఘటనల్లో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. నిర్వాహకుల వేధింపులు, పరువు, ప్రతిష్టలు రోడ్డున పడతాయనే భయంతో ఆందోళన లో ఏం చేయాలో తెలియక ప్రాణాలు పైకి తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటన తాజాగా డోన్‌లో వెలుగులోకి వచ్చింది...

"మీ మొబైల్ ఫోన్లో ఒకే ఒక క్లిక్‌తో యాప్ డౌన్లోడ్ చేసుకోండి...హామీ లేకుండానే రుణం పొందండి" లోన్ యాప్స్ నిర్వాహకులు ఇచ్చే ప్రకటనలు ఇవి. హామీ అవసరమే లేదనడంతో పేద, మధ్యతరగతి వర్గాల వారు ఆకర్షితులై తమ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటున్నారు. వివరాలు ఇవ్వడమే ఆలస్యం, క్షణాల్లో రూ.50వేల లోపు రుణం ఖాతాలో జమైపోతుంది. ఇలా ఆన్లైన్ ఆధారిత లోన్ యాప్ ఉచ్చులోకి లాగుతున్నారు. రుణం ఇచ్చేటప్పుడు హుందాగా వ్యవహరించే నిర్వాహకులు చెల్లించడం ఒక్క రోజు ఆలస్యమైనా బెదిరింపులు, వేధింపులకు దిగుతున్నారు. డౌన్లోడ్ చేసుకునేటప్పుడే మొబైలోని కాంటాక్ట్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు సహా అన్నింటికీ యాప్ నిర్వాహకులకు యాక్సెస్ ఇవ్వాలి. లేదంటే రుణం రాదంటారు. యాక్సెస్ ఇవ్వగానే రుణం తీసుకున్న వారి రుణ యాప్ సర్వర్లకు అనుసంధానమవుతుంది. అవసరార్థం అప్పు ఇస్తే చాలనుకునే సందర్భంలో షరతులు, నిబంధనలను చూసుకోకుండానే చాలామంది అంగీకరిస్తున్నారు. అదే వారి పాలిట మరణపాశమవుతోంది. రుణం తీసుకున్న రోజు నుంచే చెల్లింపుల కోసం నిర్వాహకులు ఒత్తిడి తెస్తున్నారు. చెల్లింపు ఆలస్యమయ్యే కొద్దీ వేధింపులు పెరిగిపోతాయి. రుణగ్రహీత మొబైల్ నంబర్లకు పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించే పోస్టులు, దుష్ప్రచారాలతో కూడిన సందేశాలు, ఫొటోలు పంపిస్తారు. బెదిరింపులు లెక్క చేయకపోతే రుణగ్రహీత కుటుంబ సభ్యుల ఫొటోలను మార్ఫింగ్ చేసి మొబైల్ లోని కాంటాక్ట్ నంబర్లన్నింటికీ వాట్సప్‌లో పంపుతారు. బతికుండగానే అతడి ఫొటోకు దండేసి చనిపోయినట్లు ప్రచారం చేస్తారు. వీరి ఆగడాలను కొందరు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతూ బలవన్మరణాలకు పాల్పడుతుంటే... ఇంకొందరు ఒక యాప్‌లో అప్పు తీర్చేందుకు మరో యాప్‌లో రుణాలు తీసుకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

కొత్త కొత్త పేర్లతో...

యాప్‌లను మొబైల్లోని ప్లేస్టోర్ నుంచి తొలగించడంతో నిర్వాహకులు ఇప్పుడు కొత్తకొత్త పేర్లతో మళ్లీ తెరపైకి యాప్లను తెస్తున్నారు. క్యాన్ బెస్, లెండ్ మాల్ క్యాష్ అడ్వాన్స్ రుపీ కింగ్, రుప్ బాక్స్, ఒకే సన్ ఫైన్, టౌన్ మనీ గ్రాంట్, భారత్ లోన్, ముషీ గ్రాంట్ గోల్డ్ బీ టెండ్ మాల్, భారత్ క్యాష్, క్యాష్ పూర్, లెండ్ రోజెటెండ్, స్మాల్ క్యాష్, ఎక్స్ పీ క్యాష్, మనలీ మాస్టర్, లెండ్ కింగ్, లింద్ పోస్ట్, కోకో ఫాస్ట్, కోకో లెండ్ వంటి పేర్లతో నిర్వాహకులు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కొన్ని యాప్లలో వడ్డీ మినహా యించుకుని మిగతా మొత్తాన్నే రుణగ్రహీత ఖాతాలో వేస్తారు. ఉదాహరణకు రూ.10 వేలు రుణం తీసుకుంటే రూ.7,200లు జమచేస్తారు. వారంలో రూ.10వేలు జమ చేయాలి. ఒక్కో సందర్భంలో ఒక యాప్‌లో చేసిన అప్పు తీర్చటానికి మరో యాప్ నుంచి అప్పు ఇప్పించేలా నిర్వాహకులే సహాయం చేస్తుండటం గమనార్హం.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించాలి

- విద్యుత్ సౌధ ఎదుట సిపిఎం నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్దుబాటు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు విద్యుత్ భవనం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అధ్యక్షత వహించారు. గౌస్ దేశాయ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకొస్తే కరెంటు చార్జీలు పెంచను అని చెప్పి మాట తప్పారన్నారు. 'మాట తప్పను మడమ తిప్పను' అని ప్రజలను మోసగించిన వ్యక్తి అధికారంలోకి వచ్చాక బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టారని విమర్శించారు. కరెంట్ చార్జీలను చూస్తే అసలు కంటే కొసరే ఎక్కువ ఉన్నదని అన్నారు. ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో ప్రతి సంవత్సరం కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్య అన్నారను. ఒక వినియోగదారుడు కాల్చిన యూనిట్ చార్జీలు రూ.125 అయితే కష్టం చార్జీలు, మూడు సర్దుబాటు చార్జీలు కలిపి రూ.395 అవుతుందని, మొత్తం బిల్లు రూ.519 అని చెప్పారు. కాల్చిన కరెంటు రేటు కంటే ప్రభుత్వం అదనంగా వేసే భారాలే మోయలేనంతగా ఉన్నాయన్నారు. గతంలో ఉన్న రెండు సర్దుబాటు చార్జీలకు అదనంగా మరో సర్దుబాటు చార్జీలు కలిపి జూన్ నెలలో బిల్లు వేశారని, బిల్లు చూసిన వినియోగదారుడు కరెంట్ షాక్‌కు గురయ్యాడన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2022లో తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని పద్ధతుల్లో జగన్ తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా కరెంటు చార్జీలు పెంచడానికి సుముఖత వ్యక్తం చేయని పరిస్థితిలో ఆంధ్రరాష్ట్ర ప్రజలపై మాత్రం మోయలేని భారాన్ని వేస్తున్నాడని అన్నారు. ఇదే కాకుండా భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, పట్టణాల్లో చెత్త పన్ను, ఇంటి పన్ను, కొళాయి పన్ను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారన్నారు. ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిఎస్.రాధాకృష్ణ, ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ప్రభుత్వం తాను పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించకపోతే రాబోయే కాలంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం నాయకులు అంజిబాబు, సుధాకరప్ప, షరీఫ్, అబ్దుల్లా విజయ్, నర్సింలు, రఫిక్, మహిళా సంఘం నాయకురాలు కెవిఎస్. పద్మ, పద్మ, శిరీష పాల్గొన్నారు.

సర్వేయర్లకు అవగాహన ఉండాలి

- జెసి నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాట్లాడుతున్న జెసి నారపురెడ్డి మౌర్య

భూముల సర్వే పై సర్వేయర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కర్నూలు డివిజన్‌లో జరుగుతున్న రీ సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సదస్సుకు హాజరైన సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు , భూ రక్ష పథకంపై సర్వేయర్లకు జరిగిన కర్నూలు డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడారు. గ్రామాలలో భూముల సమస్యలను నివారించుట కోసమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో వ్యవసాయ, గ్రామ కంఠం, స్థిరాస్తులకు సంబంధించిన రీ సర్వే చేస్తున్నారని అన్నారు. గ్రామ , మండల సర్వేయర్లకు భూముల సర్వే పై పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈరోజు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఖచ్చితమైన కొలతలు, సమస్యలు లేకుండా సర్వే చేయుట కొరకు గాను మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని అధునాతన పరికరాలతో డ్రోన్స్ , హెలికాప్టర్ల ద్వారా భూములను సర్వే చేస్తున్నామన్నారు. సర్వేలో సర్వేయర్లు, విఆర్ఒలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలన్నారు. వచ్చిన అప్పీల్స్ ను మొబైల్ మెజిస్ట్రేట్ ఏ విధంగా డిస్పోస్ చేయాలి, ఫీల్డ్ విజిట్ చేసినప్పుడు ఆర్ఎస్ఆర్ లో నమోదు ప్రక్రియపై, కో రిలేషన్ మ్యాప్ పై, స్టోన్ రిలేషన్ మ్యాప్, యూనిక్ ఐడి, పర్సనల్ ఇన్ఫర్మేషన్ రిజిస్టర్, తదితర అంశాలపై హాజరైన సిబ్బందికి అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ హరిప్రసాద్, ల్యాండ్ సర్వే ఎడి రామ్మోహన్, డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్నలక్ష్మి , విజయ సారధి, తహశీల్దార్, డిప్యూటీ తహసిల్దార్లు, కర్నూల్ డివిజన్ లోని సర్వేయర్లు, విఆర్ఒలు పాల్గొన్నారు.

పిఆర్‌సి కమిటీ ఏర్పాటు ఆహ్వానిస్తున్నాం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేయడానికి ఆహ్వానిస్తున్నట్లు ఎపిఎన్‌జిఒ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్ , నగర అధ్యక్షులు కాశన్న పేర్కొన్నారు. శుక్రవారం ఎపిఎన్‌జిఒ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ గాంధీ విగ్రహం సమీపంలో ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జోహార్ లాల్, కాశన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం హర్షణీయమన్నారు. ఉద్యోగుల పెండింగ్ డిఎ విడుదలతో పాటు ఇతర ఆర్థిక బకాయిలను కూడా విడుదల చేస్తామని చెప్పడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, వ్యవసాయ శాఖ మరియు ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఎజప ఎన్‌జిఒ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

క్రీడలకు మౌలిక సదుపాయాలు

- శిక్షణ కాలంలో క్రీడాకారుకే అనుమతించాలి
- స్విమ్మింగ్ పూల్ ఆధునీకరణ ప్రతిపాదనలు పంపండి
- క్రీడా సంస్థలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

క్రీడలకు కావల్సి మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు పంపాలని, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు క్రీడాకారులకు కేటాయించిన శిక్షణ సమయంలో వారిని మాత్రమే స్టేడియంలోకి అనుమతించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కర్నూలు నగరంలోని స్పోర్ట్స్ అథారిటీకి చెందిన స్విమ్మింగ్ పూల్, అవుట్‌డోర్ స్టేడియంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్విమ్మింగ్‌పూల్‌లో క్రీడాకారులు దుస్తులను మార్చుకునే గదుల పరిశీలించి వాటి ఆధునీకరణకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. స్విమ్మింగ్ పూల్, అవుట్‌డోర్ స్టేడియంలో కలెక్టర్ కలియతిరిగారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారుల సమయాన్ని క్రీడా శాఖ సిఇఒ రమణను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు ఉదయం 6 గంటల నుంచి 7. 30 గంటల వరకు క్రీడా సాధనకు అనుమతించాలన్నారు. ఆ సమయంలో ఏ ఒక్క వాకర్‌ను సైతం స్టేడియం ట్రాక్ లోకి అనుమతించవద్దని ఆదేశించారు. క్రీడాకారులే దేశ భవిష్యత్తుగా భావించి ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అన్నారు. భవనాల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తమకు పంపాలని క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. స్టేడియంలోని ప్రతి ప్లే ఫీల్డ్‌ను తనిఖీ చేశారు. మైదానంలో తిరిగి మరమ్మతులకు కావలిసిన వివరాలు పంపాలన్నారు. అథ్లెటిక్ ట్రాక్, జిమ్, వెయిట్ లిఫ్టింగ్ రూమ్ , తదితర క్రీడా మైదానాలను పరిశీలించారు.కోచ్‌లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిఇఒ రమణ, విశ్రాంత చీఫ్ కోచ్ నటరాజరావు , విశ్రాంత ఉద్యోగి శేషఫణి , పలువురు కోచ్‌లు క్రీడా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్టేడియాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే జె.సుధాకర్

మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-కోడుమూరు

ప్రపంచ దేశాలను అధ్యయనం చేసిన మహామేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కోడుమూరు మండలం ముడుమలకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లేష్, ఉప సర్పంచి గోకారి, బోయ మధు, సుంకన్న, ప్రహల్లాదరెడ్డి, హరిజన మద్దిలేటి, అయ్యా స్వాములు , గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే ఉపాధి పనులు : వ్యకాసం

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఉపాధి కూలీలతో వెంకట్రాముడు

గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పాత పద్ధతిలోనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటరాముడు అన్నారు. శుక్రవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబంలో భర్త, భార్య, ఇద్దరు పిల్లలు ఉంటే నల్గురు కలిసి నాలుగు వారాలు పనులకు పోతే 100 రోజులు అయిపోతున్నాయన్నారు. నిత్యావసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా రూ.272 లు సరిపోవడం లేదని, రేట్లకు అనుగుణంగా రూ.600లు వేతనం పెంచాలన్నారు. 100 రోజులు పనులు పూర్తి అయినవారికి పనిముట్లు, ఇవ్వాలని పాత విధంగానే పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టం రక్షణకు పేదలను సమీకరించి తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతం సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష,కార్యదర్శులుగా మాబి, రవి,ఉపాధ్యక్షులుగా మహాలక్ష్మి, సహాయ కార్యదర్శిగా రంగరాజు, కోశాధికారిగా లలితమ్మ, కమిటి సభ్యులు ఉష నెబి,లక్ష్మీదేవి, బి.మద్దమ్మ,కె.లీలవతమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆటో కార్మికుల హక్కుల కోసం, ఈ చలానాల పెంపుదలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు ఆటో కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు నాయకులు కోరారు. కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో ట్రాలీ ఆటో యూనియన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జండాను ఆవిష్కరించారు. ఆటో యూనియన్ నగర అధ్యక్షులు వలి అధ్యక్షతన ట్రాలీ ఆటో యూనియన్ జెండాను సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు ఎగరవేశారు. ఆర్.నరసింహులు , ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె. ప్రభాకర్, ఆటో యూనియన్ నగర కార్యదర్శి బి.రాధాకృష్ణ, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ, వీకర్ సెక్షన్ కాలనీ సిపిఎం శాఖ కార్యదర్శి ఎం.జమ్మన్నలు మాట్లాడారు. ట్రాలీ ఆటో కార్మికులు యూనియన్ పెట్టుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఆటో కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం , బాడుగలు సరిగా లేకపోవడం, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వంటి కారణాలతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ చలానాలను ప్రభుత్వం విపరీతంగా పెంచి వసూలు చేయడం వలన, ఆటో కార్మికులు ఊపిరాడక అల్లాడుతున్నారని తెలిపారు. వివిధరకాల భారాలతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నామని అన్నారు. దీనికి తోడు పోలీసుల వేధింపులతో, చలానాల పేరుతో సంపాదించినదంతా చలానాలకు కట్ట వలసి వస్తున్నదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భారాల నుండి ఆటో కార్మి కులను విముక్తి చేయాలన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకి తగిన గుణపాఠం తప్పదనిహెచ్చరించారు. పోరాటం ద్వారానే మన హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర నాయకులు ఈ ఎల్లప్ప, వార్డు నాయకులు సత్యం, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు మున్నా, సర్దార్ పాల్గొన్నారు.

నునసరాళ్లకు చేరిన పీఠాధిపతి

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం పరిధిలోని నునుసరాళ్ల గ్రామంలో దేవాలయాల ప్రతిష్టతకు కర్ణాటక హంపి పీఠాధిపతి, విరూపాక్షి దేవాలయ సంస్థాన పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి శుక్రవారం సాయంత్రం గ్రామానికి చేరుకున్నారు. పీఠాధిపతిని గ్రామస్తులు దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. శ్రీ గణపతి, శ్రీ నంది, ధ్వజ, శిఖర, నాభిశీల, నాగదేవత, సహిత శ్రీ అన్నపూర్ణ సమేత సోమలింగేశ్వర ప్రతిష్ట సందర్భంగా పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం హంపి పీఠాధిపతిచే ప్రతిష్ట జరుగుతుందని నిర్వాహకులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి వల్లే అరుదైన గౌరవం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బివై.రామయ్యను సన్మానిస్తున్న కార్పొరేటర్లు , అభిమానులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వల్లే తనకు అరుదైన గౌరవం లభించిందని నగర మేయర్ బివై. రామయ్య అన్నారు. ఆల్ ఇండియా మేయర్స్ ఆఫ్ కౌన్సిల్ కార్యనిర్వాహక సభ్యుడిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో కర్నూలు 2వ ర్యాంకు సాధించిందన్నారు. అందుకు అమలు చేసిన ప్రణాళికల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఎఐసిఎం తనకు కమిటీలో స్థానం కల్పించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు పర్యాయాలు మేయరుగా పనిచేసిన అనుభవజ్ఞులు ఉన్నా తొలిసారి మేయర్ అయినా తనకు రెండేళ్ళకే ఎఐసిఎంలో ప్రాతినిధ్యం వహించే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు రమణ, నారాయణ, విద్యార్థి విభాగం నాయకులు రెడ్డిపోగు ప్రశాంత్, మణిరెడ్డి, కోనేటి వెంకటేశ్వర్లు, మహేష్, హర్ష, మధు, సాయిరాం, కార్పొరేటర్లు, పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ , వేదికపై అధికారులు, కార్పొరేటర్లు

దళారీలు లేనిది వాలంటీర్ల వ్యవస్థ

కర్నూలు ఎమ్మెల్యేగా హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : దళారులు లేని వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ,వార్డు వలంటీర్ల సేవలు అమోఘం, అద్భుతం అంటూ కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అభివర్ణించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెలకొల్పిన గ్రామ వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా లంచాలకు తావులేకుండా అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే వాలంటీర్ వ్యవస్థను సీఎం జగన్ ఏర్పాటు చేశారన్నారు. కర్నూలు నియోజకవర్గంలో 7వ వార్డ్ నుండి 12వ వార్డుల్లో ఉన్న 18 నుండి 29 వరకు ఉన్న సచివాలయల వాలంటర్లకు సేవా మిత్ర - సేవారత్న - సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం సేవమిత్ర అవార్డులతో ఘనంగా సన్మానించారు. కర్నూలు నియోజకవర్గంలో ఐదుగురు వాలంటీర్లకు సేవ వజ్రా అవార్డు లభించిందన్నారు.మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రామ్ లింగేశ్వర్, మెప్మా అధికారి ఆర్. వెంకట లక్ష్మి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆర్‌బికెలో అన్నీ రకాల విత్తనాలు : ఎఒ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోనీ అన్నీ రైతు భరోసా కేంద్రాలలో అన్నీ రకాల పంట విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఎఒ మల్లేష్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం రైతు సంఘంతో సమీక్షించి మాట్లాడారు. పత్తి, మిరప, పెసర, కంది, పిల్లి పెసర, వేరుశనగ వంటివి ప్రస్తుతం సిద్ధంగా ఉన్నాయని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సబ్సిడీ కింద వ్యవసాయ పనిముట్లు కావలసిన వారు రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

13న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి సి బెళగల్

సిబెళగల్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 13 న ఉంటుందని ఎంపిడిఒ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జరిగిన అభివృద్ధిపై సమీక్షించుకుని, చేయాల్సిన అభివద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోడానికి అన్ని శాఖల అధికారులు సిద్ధం కావాలన్నారు.

మాట్లాడుతున్న నరసింహులు

ఒపిఎస్‌ను అమలు చేయాలి

- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఉద్యోగ, ఉపాధ్యాయు లకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టనున్న జిపిఎస్ అవసరం లేదని, గతంలో హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ పథకాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు, కార్యదర్శులు రామన్, చంద్రపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం యుటిఎఫ్ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ అధ్యక్షతన గోనెగండ్లలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు జిపిఎస్‌ను అమలు చేస్తూ రాష్ట్రంలో రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశలను ఆవిరి చేస్తూ సిపిఎస్ పథకాన్ని రద్దు చేశామని చెప్పడం విడ్డూరమని అన్నారు. సిపిఎస్ కన్నా మెరుగైన పథకం అంటూ గ్యారెంటీ పెన్షన్ స్కీంను అమలు చేసి పెన్షన్ పిఆర్‌సి డిఎ, ఈహెచ్ఎస్, క్వాంటం ఉద్యోగి వాటా, కమ్యూనికేషన్, రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఆదాయ పన్ను ప్రయోజనాలు, ఉద్యోగి మరణిస్తే అంత్యక్రియల ఖర్చులు ఏమీ వర్తించని తెలిపారు. జిపిఎస్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులను వారి విరమణ అనంతరం భవిష్యత్తుకు భరోసా లేకుండా చేయడం దారుణమని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిపిఎస్ విధానాన్ని అమలు నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాల ద్వారా పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. యుటిఎఫ్ నాయకులు వెంకటరమణ, రాముడు, జిక్రియా, లక్ష్మణరావు, హుస్సేన్, శివరాముడు, అక్బర్ పాల్గొన్నారు.

వ్యవసాయ బావి పూడ్చివేతకు ప్రయత్నం

- వారం పద్మక్కపై ఫిర్యాదు చేసిన బాధితులు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన వారం పద్మక్క ఈదులదేవరబండ గ్రామానికి చెందిన టిడిపి నేత సుభాన్, ఆయన అనుచరుడు మద్దయ్యకు చెందిన వ్యవసాయ బావిని ప్రొక్లెయిన్‌తో పూడ్చివేతకు ప్రయత్నించడంపై శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడారు. 417 సర్వే నెంబర్‌లో 1.26 ఎకరాల విస్తీర్ణంలో వారం పద్మక్కకు పొలం ఉందని తెలిపారు. ఆ పొలానికి ఆనుకొని 393 బి1/ఎ సర్వే నెంబర్‌లో 4.47 ఎకరాల పొలం తమకు ఉందన్నారు. ఆమెకు సంబంధించిన పొలాన్ని సర్వేయర్‌తో కొలత పెట్టి తీసుకోవాలని తెలిపామన్నారు. పొలం సమీపంలోని లక్షలాది విలువ చేసే ప్రభుత్వ ఫారంపాండ్‌ను ప్రొక్లెయిన్‌తో పూడ్చి వేసి అంతటితో ఆగకుండా వ్యవసాయ బావిని సైతం పూడ్చి వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ప్రొక్లెయిన్ డ్రైవర్‌ను అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు హత్య కేసులో ముద్దాయిగా ఉంటూ పెరోల్‌పై బయటికి వచ్చి దౌర్జన్యాలకు దిగడం సరైన పద్ధతి కాదని, ఆమె నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయంపై ఎస్ఐ భూపాలుడును వివరణ కోరగా... బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్నారు.

బాలల వేసవి శిబిరం ముగింపు ఉత్సవం

ప్రజాశక్తి - ఆదోని

చిన్నారులకు బహుమతి ఇస్తున్న సభ్యులు

అవోపా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పఠనాలయం సౌజన్యంతో పది రోజులపాటు కొనసాగిన బాలల వేసవి శిబిరం ముగింపు ఉత్సవం శుక్రవారం వైశ్య హాస్టల్‌లో ఘనంగా జరిగింది. పది రోజులపాటు వేదిక్ మ్యాథ్స్ అబాకస్, చెస్, సంగీతం, శ్లోకాలు, ఆర్ట్ వర్క్ వంటి ఎన్నో ఉపయోగకరమైన కళలపై 85 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులు ప్రసన్న, కవిత, మమత, రాణి, తులసి, పద్మను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్ గుప్త మాట్లాడారు. చిన్నతనంలోనే విద్యార్థులు సన్మార్గంలో నడిచేందుకు, సృజనాత్మక శక్తి అలవాటు చేసేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అవోపా సభ్యులు వీరన్న శెట్టి, పఠనాలయం సభ్యులు సనత్ కుమార్, రాజు, మహిళా విభాగ్ సెక్రటరీ మమతశ్రీ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా...

- టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి-ఆలూరు

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'పై చర్చ వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఆలూరులో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో వైసిపి నాయకుల్లో వణుకు పుడుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలకు రక్షణ కరువైందని విమర్శించారు. 5 కోట్ల మంది ప్రజల భవితకు భరోసా ఇచ్చే విధంగా చంద్రబాబు నాయుడు 6 గ్యారంటీ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. ఆడ బిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.1500, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, తల్లి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది చదువుతున్నా ఒక్కొక్కరి రూ.15 వేలు, ప్రతి రైతుకూ రూ.20 వేలు, నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు. ఏడాదికి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ చంద్రబాబు పాలన కోరుకుంటున్నారని తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర కు విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, నారాయణ, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, ఉచ్చవీరప్ప, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, పరమారెడ్డి, షేక్షావలీ, విజయ భాస్కర్ గౌడ్, తిప్పయ్య, విష్ణు రెడ్డి, సుధాకర్, జిల్లా నాయకులు నరసప్ప, భాస్కర్, సురేందర్, నాగరాజు, హంపయ్య, సోమశేఖర్, ఎల్లప్ప, కృష్ణమనాయుడు, రంగన్న, కృష్ణ, వెంకటేశ్వర్లు, సన్నప్ప, గూళ్యం రామాంజనేయులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

ఎంపిపి హేమలత దంపతులను కలిసిన ఎంపిడిఒ కొండయ్య

సమన్వయంతో అభివృద్ధి చేసుకుందాం

- ఎంపిపి జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని పదోన్నతిపై వచ్చిన ఎంపిడిఒ సివి.కొండయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాసులుకు ఎంపిపి జూటూరు హేమలత మారయ్య సూచించారు. శుక్రవారం బదిలీపై వచ్చిన ఎంపిడిఒ కొండయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఎంపిపి హేమలత స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. మండలంలో ప్రధానమైన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కలిసి పని చేద్దామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందన్నారు. మండలంలో చిప్పగిరి నుంచి మద్దికెరకు వెళ్లేందుకు ఆర్అండ్‌బి రోడ్డు వేసేందుకు ప్రభుత్వం రూ.12 కోట్లు మంజూరు చేసిందన్నారు. టెండర్ పూర్తయిన వెంటనే పనులు చేపడతారన్నారు. వైసిపి మండల యువ నాయకులు జూటూరు మారయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగభూషణం, నరసింహులు పాల్గొన్నారు.

ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం కోసం సమరశీల పోరాటాలు

- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాలకు సాగునీరు, 1.20 లక్షల జనాభాకు తాగునీరందించే రాజోలి బండ డైవర్ట్ స్కీం (ఆర్‌డిఎస్) కుడి కాలువ నిర్మాణం కోసం సిపిఐ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి బిటి.చిన్నన్న అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గిడ్డయ్య హాజరయి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చి నాలుగేళ్ల పూర్తయినప్పటికీ జిల్లాలో ఉన్న వేదవతి, గుండ్రేవుల, ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణ పనులు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలు రాజమేలుతున్నాయని, కరువు, వలసలను నివారించాలంటే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 20, 21న సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు పత్తికొండ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సిపిఐ జిల్లా నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ గోనెగండ్ల మండల కార్యదర్శి నాగప్ప, సిపిఐ సీనియర్ నాయకులు బజారి, కెసి.జబ్బార్, దాదావలీ, రాజీవ్, రంగస్వామి, బాలు, మహిళా సంఘం నాయకులు ఈరమ్మ, నాగవేణి, సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, వీరేష్, బిజి.వెంకటేష్, సుంకన్న, నరసింహ చారి, హనుమంతు, శాంతప్ప విజయ్, నాగేంద్ర, జయరాం, నరసింహులు, లచ్చప్ప పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గిడ్డయ్య

టిబి రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ

ఆదోని : పట్టణంలోని టిబి కేంద్రంలో ప్రధాన మంత్రి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 15 మంది టిబి రోగులకు శుక్రవారం ఎంపిహెచ్ఎస్ బాబురాజు ఆధ్వర్యంలో పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఒటిసి డాక్టర్ షేకూన్ భాను మాట్లాడారు. పట్టణానికి చెందిన ఆదెప్ప మిత్ర బృందం, టిబి సిబ్బంది కలిసి రూ.వెయ్యి విలువ చేసే సమతుల్య ఆహారం కిట్లను అందించామన్నారు. ప్రభుత్వం నుంచి ప్రతి నెలా రూ.500 ప్రకారం ఆరు నెలలు ఇస్తారన్నారు. దేశాన్ని టిబి రహితంగా మార్చేందుకు దాతలు ముందుకొచ్చి టిబి రోగులను దత్తత తీసుకోవాలని కోరారు. ఎంపిహెచ్ఎస్ లలితమ్మ, టిబిహెచ్‌వి మనోరంజని, సుబ్బమ్మ బాయి పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమిలో ఖరీఫ్ సాగు అనుకూలం : ఎడిఎ

ఆలూరు : ఏరువాక పౌర్ణమిలో ఖరీఫ్ సాగు అనుకూలంగా ఉంటుందని ఎడిఎ సునీత తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలో ఖరీఫ్‌లో సాగు చేసే రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ ప్రాంతంలోని రైతు ఛత్రప్ప 4 ఎకరాల్లో పదును చేసిన పొలంలో కంది విత్తనం విత్తారు. ఎఒ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని గజ్జహళ్లి గ్రామానికి చెందిన బోయ కొత్తింటి నాగలక్ష్మి (22) కర్ణాటక రాష్ట్రం మునిరాబాద్ ఉలిగిలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సమేతంగా గురువారం కర్ణాటక రాష్ట్రం ఉలిగెలో దర్శనానికి వెళ్లారు. శుక్రవారం ఉదయం బోయ కొత్తింటి నాగలక్ష్మి కొందరు మహిళలు రైల్వే ట్రాక్ వద్దకు బహిర్భూమికి వెళ్లారు. రైలు వస్తుందని గమనించి అందరూ పక్కకు వెళ్లగా నాగలక్ష్మి కొంగు రైల్వే ట్రాక్‌కు ఇరుక్కుంది. అంతలోనే ప్రమాదవశాత్తు రైలు వచ్చి ఢీకొనడంతో శరీరం రెండు ముక్కలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆమె పుట్టిల్లు హోళగుంద గ్రామం. మండలంలోని గజ్జహళ్లి గ్రామానికి చెందిన యువకునికి ఇచ్చి వివాహం చేశారు. ఈమె మృతి పట్ల హోళగుందతో పాటు గజ్జిహళ్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

'భవిష్యత్తుకు గ్యారంటీ'పై చర్చ

- టిడిపి మండల అధ్యక్షులు వెంకటేష్ స్వామి

ప్రజాశక్తి - మంత్రాలయం

పేదల సంక్షేమం కోసం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ద్వారా ప్రకటించిన 'భవిష్యత్తుకు గ్యారంటీ' అనే అంశంపై చర్చావేదిక నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక హెచ్ఆర్‌బి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం ఉంటుందని చెప్పారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నాలుగు మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ పి.కోటేశ్వర రావును ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి కలిశారు. శుక్రవారం విజయవాడలోని మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయంలో కోటేశ్వర రావును చెన్నకేశవ రెడ్డి కలిసి ఎమ్మిగనూరు సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెన్నకేశవ రెడ్డి తెలిపారు.

సంపద సృష్టి చంద్రబాబు నైజం

- ప్రభుత్వ ఆస్తులను అమ్మి ప్రజలను అప్పుల పాలు చేస్తున్న జగన్
- మార్పు కోరుకుంటున్న రాష్ట్ర ప్రజానీకం
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

సహజ సంపద సృష్టించి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజలకు మేలు చేయడమే టిడిపి అధినేత చంద్రబాబు నైజమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవగాహన రాహిత్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. ప్రభుత్వ, ప్రజల ఆస్తులను అమ్మి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలను అప్పులపాలు చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా ఆరు పథకాలను ప్రకటించారని చెప్పారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రస్తుతం జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని వైసిపి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రచారం చేయడం భావ్యం కాదన్నారు. వాటికి మించి చంద్రబాబు కొత్త పథకాలు ప్రకటించారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక అనేక సంస్థలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయని, అమర రాజా సంస్థ తెలంగాణకు వెళ్లిపోయిందని చెప్పారు. రాష్ట్ర ప్రజల కోసమే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు చేస్తున్నారని, యువనేత లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. ప్రజలను చైతన్యవంతం చేయడం, ప్రజలకు అండగా ఉండడమే వారి లక్ష్యమన్నారు. త్వరలోనే భవిష్యత్తు గ్యారంటీ పథకాలపై, రాయలసీమ మిషన్‌పై 150 రోజుల పాటు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. నాయకులు శ్రీనివాసాచారి, మారుతీ రావు, పాడేగల్ అయ్యన్న, బసవ, నాగరాజు, ఉమాపతి నాయుడు, రంగస్వామి నాయుడు, భూపాల్ చౌదరి, లక్ష్మీనారాయణ, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, జయరాం, మధిర వీరేష్, సాధికా బేగం, శాంతి, రామకృష్ణ, మాధవ్, వీరేష్, ఓంకార్ రెడ్డి, కల్యాణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

సజ్జలను కలిసిన మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014, 2019 ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో వైసిపి గెలుపు కోసం విశేషంగా కృషి చేశామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైసిపి సర్పంచులు, ఎంపిటిసిల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశామన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి మరోసారి విజయఢంకా మోగించడం ఖాయమని తెలిపారు. వైసిపి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తనకు అవకాశం ఇస్తే ఆలూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

దశాబ్దాల యువత కల సాకారం

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుతో దశాబ్దాల యువత కల సాకారం చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డికి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాదే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడంతో యువత హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. డివిజన్ గౌరవ సలహాదారులు ఢణాపురం శేషన్న, పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, జాయింట్ సెక్రటరీ బి.రాముడు పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం స్వాధీనం

- రూ.2 లక్షల విలువ చేసే 40 బాక్సుల కర్ణాటక మద్యం పట్టివేత
- ఐదు మోటార్ సైకిళ్లు స్వాధీనం
- ఆరుగురు నిందితుల అరెస్టు
- డీఎస్పీ సీతారామయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామయ్య

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మండలంలో భారీగా అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య తెలిపారు. రూ.2 లక్షల విలువ చేసే 40 బాక్సుల కర్ణాటక మద్యం, ఐదు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని, ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. శుక్రవారం కోసిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. కోసిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎరిషావలీ, ఎస్ఐ రాజారెడ్డి, కోసిగి పోలీసు స్టేషన్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మండలంలోని మూగలదొడ్డి గ్రామ శివారులో మూగలదొడ్డి పంపు హౌస్ వద్ద దాడి చేసినట్లు తెలిపారు. మొత్తం 40 బాక్సుల మద్యం, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. మద్యం విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని తెలిపారు. కోసిగి గ్రామానికి చెందిన నల్లబోతుల చిన్నారెడ్డి, బూగేని వీరేష్, తమినిగెని సీతారాముడు, కందుకూరు గ్రామానికి చెందిన బోయ వీరారెడ్డి, అగసనూరు గ్రామానికి చెందిన గొర్ల చిన్న భీమేష్, కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా రాజోలి బండకు చెందిన పెద్ద కర్రెప్పపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన పెద్ద కర్రెప్పతో సంబంధం ఏర్పరచుకొని గత కొన్ని సంవత్సరాల నుంచి కర్ణాటక మద్యం బాక్సులు కొనుగోలు చేసి తుంగభద్ర నది తీరం గుండా మండలానికి తీసుకొచ్చి ఎక్కువ లాభాలకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఇదివరకే వీరిపై కోసిగి పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు చెప్పారు. భారీ మొత్తంలో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకోవడంతో సిఐ ఎరిషావలీ, ఎస్ఐ రాజా రెడ్డిని, సిబ్బందిని ఎస్పీ అభినందించారని తెలిపారు. సిఐ ఎరిషావలీ, ఎస్ఐ రాజారెడ్డి, పెద్దకడబూరు ఎస్ఐ శ్రీనివాసులు, కోసిగి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ సుబ్బరాజు

సచివాలయాల్లో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఎరిగేరి, తోవి గ్రామ సచివాలయాలను ఎంపిడిఒ సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం సిబ్బంది హాజరు పట్టికను ఆధారం చేసుకొని, బయో మెట్రిక్ అటెండెన్స్‌ను పరిశీలించారు. అనంతరం వైఎస్ఆర్ బీమా ఎన్‌రోల్‌మెంట్, ఈ-సర్వీస్ రిక్వెస్ట్ పరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది సమావేశం నిర్వహించారు. వాలంటీరు పనితీరుపై పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. పంచాయతీ కార్యదర్శులు యోగేశ్వర్ రెడ్డి, నాగేష్, ఆంజనేయులు, అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ వహీద్, హుస్సేనమ్మ పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు విధానంలోకి మార్చాలి

- ఎపి మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి

ప్రజాశక్తి-ఆలూరు

ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసిన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు విధానంలోకి మార్పు చేయాలని ఎపి మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి శుక్రవారం కోరారు. ప్రభుత్వ శాఖల్లో విద్యార్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రావడం లేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. కాంట్రాక్టు విధానంలోకి మార్చి న్యాయం చేయాలన్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల స్థితిగతులపై ప్రభుత్వం ఓ కమిటీని నియమించి న్యాయం చేయాలని కోరారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

పండితుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఒక్కటైన జంటలను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం, మాధవరం గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహాలకు ఆహ్వానించిన వారు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి శాలువా, పూలమాలలు వేసి ఘనంగా ఆహ్వానించారు. వైసిపి కోసిగి మండలాధ్యక్షులు మురళీ రెడ్డి, చెట్నేహళ్లి సర్పంచి అంజినయ్య, కార్యకర్త ఈరన్న పాల్గొన్నారు.

'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి : వ్యకాస

ప్రజాశక్తి - ఆస్పరి

ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యకాస ఆధ్వర్యంలో మండలంలోని కైరుప్పల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల దగ్గరకు వెళ్లి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. ప్రతి కూలీకీ రూ.600 దినసర కూలి ఇవ్వాలని తెలిపారు. జాబ్ కార్డు ప్రతి కుటుంబానికీ 100 నుంచి 200 పని దినాలకు పెంచాలన్నారు. ఉపాధి కూలీలు ఈరన్న, వీరభద్ర, వీరేష్, రంగన్న పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్

జనసేనకు రూపా జగదీష్ గుడ్ బై

- సయ్యద్ ఇద్రూస్ కూడా రాజీనామా

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న రూపా జగదీష్

ఎమ్మిగనూరులో జనసేన పార్టీకి సినీ నిర్మాత, జనసేన పార్టీ నియోజకవర్గ నేత రూపా జగదీష్‌తో పాటు సయ్యద్ ఇద్రూస్ బాషా గుడ్ బై చెప్పారు. శుక్రవారం స్థానిక ఎస్ఎంటి కాలనీ వద్ద ఉన్న ఐజె సొల్యూషన్స్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత 2 నెలల క్రితం జనసేన పార్టీ ముఖ్య నేత నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు చింత సురేష్ సమక్షంలో దాదాపు 250 మందితో జనసేనలో చేరామని తెలిపారు. చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జీగా ఉన్న రేఖాగౌడ్ తమను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే కార్యకర్తలు, నాయకులు అయోమయంలో ఉన్నారని తెలిపారు. రేఖా గౌడ్ స్థానికంగా ఉండడం లేదని, జనసేన శ్రేణులకు ఏమైనా సమస్యలు వస్తే పట్టించుకునే వారే లేరని చెప్పారు. పార్టీకి క్యాడర్ దూరమవుతోందని తెలిపారు. తానుంటే రేఖా గౌడ్‌కు సీటు దక్కదనే భయంతో తమను బయటికి పంపించాలని కుట్ర చేస్తున్నారని చెప్పారు. అందుకే అక్కడ ఉండి తమ గౌరవం పోగొట్టుకునే దానికన్నా బయటకు రావడమే మేలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పవన్ కల్యాణ్ ఆశయాలను రేఖా గౌడ్ విస్మరిస్తూ అడపాదడపా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. జనసేనకు రాజీనామా చేస్తున్నట్లు, త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. అనంతరం సయ్యద్ ఇద్రూస్ బాషా మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ విధానాలు నచ్చి పార్టీలో చేరామని, రేఖా గౌడ్ విధానాలు నచ్చక బయటికి వెళ్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు టైలర్ హరి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దుకు జిపిఎస్ ప్రత్యామ్నాయం కాదు

- ఎస్‌టియు రాష్ట్ర అదనపు కార్యదర్శి నాగరాజు

ప్రజాశక్తి - ఆదోని

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిపిఎస్ రద్దుకు జిపిఎస్ ప్రత్యామ్నాయం కాదని, పాత పెన్షన్ విధానం కావాలని ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో ఎస్‌టియు 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదోని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నాగరాజు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వయం పోరాటాలు, ఐక్య ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ఇస్తూ విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై కృషి చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియు అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ (ఒపిఎస్) విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సిపిఎస్‌ను కొన్ని రాష్ట్రాలు రద్దు చేసినప్పుడు ఎపికి ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు.

CHANGE OF NAME

I, Shaik Abdul Rawoof (Old Name) S/o Mohammed Hanif R/o. H.No:1-501-3 Bharpet , Adoni, Kurnool dist, AP., I changed my name to Shaphelwan Abdul Rawoof Henceforth I will be known as SHAPHELWAN ABDUL RAWOOF.

లోన్ యాప్‌లతో ప్రాణాల మీదకు...

- బెదిరింపులకు పాల్పడుతున్న నిర్వాహకులు
- ఆత్మహత్యలకు దారి తీస్తున్న వైనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సాంకేతికత కొన్ని సందర్భాల్లో దారి తప్పుతోంది. అరచేతిలోనే అన్నీ చూపిస్తున్న మొబైల్ టెక్నాలజీ అదే చేత్తో ప్రజల ప్రాణాలను కూడా బలి తీసుకుంటోంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని లోన్ యాప్ నిర్వాహకులు చెలరేగిపోతున్నారు, వారి వలలో పడి రుణాలు తీసుకు న్న అమాయకులు తిరిగి చెల్లించలేనప్పుడు వారి వేధింపులు తాళలేక తనువు చాలిస్తున్నారు. ఇటు వంటి సంఘటనల్లో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. నిర్వాహకుల వేధింపులు, పరువు, ప్రతిష్టలు రోడ్డున పడతాయనే భయంతో ఆందోళన లో ఏం చేయాలో తెలియక ప్రాణాలు పైకి తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటన తాజాగా డోన్‌లో వెలుగులోకి వచ్చింది...

"మీ మొబైల్ ఫోన్లో ఒకే ఒక క్లిక్‌తో యాప్ డౌన్లోడ్ చేసుకోండి...హామీ లేకుండానే రుణం పొందండి" లోన్ యాప్స్ నిర్వాహకులు ఇచ్చే ప్రకటనలు ఇవి. హామీ అవసరమే లేదనడంతో పేద, మధ్యతరగతి వర్గాల వారు ఆకర్షితులై తమ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటున్నారు. వివరాలు ఇవ్వడమే ఆలస్యం, క్షణాల్లో రూ.50వేల లోపు రుణం ఖాతాలో జమైపోతుంది. ఇలా ఆన్లైన్ ఆధారిత లోన్ యాప్ ఉచ్చులోకి లాగుతున్నారు. రుణం ఇచ్చేటప్పుడు హుందాగా వ్యవహరించే నిర్వాహకులు చెల్లించడం ఒక్క రోజు ఆలస్యమైనా బెదిరింపులు, వేధింపులకు దిగుతున్నారు. డౌన్లోడ్ చేసుకునేటప్పుడే మొబైల్‌లోని కాంటాక్టు నంబర్లు, ఫొటోలు, వీడియోలు సహా అన్నింటికీ యాప్ నిర్వాహకులకు యాక్సెస్ ఇవ్వాలి. లేదంటే రుణం రాదంటారు. యాక్సెస్ ఇవ్వగానే రుణం తీసుకున్న వారి రుణ యాప్ సర్వర్లకు అనుసంధానమవుతుంది. అవసరార్థం అప్పు ఇస్తే చాలనుకునే సందర్భంలో షరతులు, నిబంధనలను చూసుకోకుండానే చాలామంది అంగీకరిస్తున్నారు. అదే వారి పాలిట మరణపాశమవు తోంది. రుణం తీసుకున్న రోజు నుంచే చెల్లింపుల కోసం నిర్వాహకులు ఒత్తిడి తెస్తున్నారు. చెల్లింపు ఆలస్యమ య్యే కొద్దీ వేధింపులు పెరిగిపోతాయి. రుణగ్రహీత మొబైల్ నంబర్లకు పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించే పోస్టులు, దుష్ప్రచారాలతో కూడిన సందేశా లు, ఫొటోలు పంపిస్తారు. బెదిరింపులు లెక్క చేయకపోతే రుణగ్రహీత కుటుంబ సభ్యుల ఫొటోలను మార్ఫింగ్ చేసి మొబైల్ లోని కాంటాక్టు నంబర్లన్నింటికీ వాట్సప్‌లో పంపుతారు. బతికుండగానే అతడి ఫొటోకు దండేసి చనిపోయినట్లు ప్రచారం చేస్తారు. వీరి ఆగడాలను కొందరు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతూ బలవన్మరణాలకు పాల్పడుతుంటే... ఇంకొందరు ఒక యాప్‌లో అప్పు తీర్చేందుకు మరో యాప్‌లో రుణాలు తీసుకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

కొత్త కొత్త పేర్లతో...

యాప్‌లను మొబైల్లోని ప్లేస్టోర్ నుంచి తొలగించడంతో నిర్వాహకులు ఇప్పుడు కొత్తకొత్త పేర్లతో మళ్లీ తెరపైకి యాప్లను తెస్తున్నారు. క్యాన్ బెస్, లెండ్ మాల్ క్యాష్ అడ్వాన్స్ రుపీ కింగ్, రుప్ బాక్స్, ఓకే సన్ ఫైన్, టౌన్ మనీ గ్రాంట్, భారత్ లోన్, ముషీ గ్రాంట్ గోల్డ్ బీ టెండ్ మాల్, భారత్ క్యాష్, క్యాష్ పూర్, లెండ్ రోజెటెండ్, స్మాల్ క్యాష్, ఎక్స్ పీ క్యాష్, మనలీ మాస్టర్, లెండ్ కింగ్, లింద్ పోస్ట్, కోకో ఫాస్ట్, కోకో లెండ్ వంటి పేర్లతో నిర్వాహకులు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కొన్ని యాప్లలో వడ్డీ మినహా యించుకుని మిగతా మొత్తాన్నే రుణగ్రహీత ఖాతాలో వేస్తారు. ఉదాహరణకు రూ.10 వేలు రుణం తీసుకుంటే రూ.7,200లు జమచేస్తారు. వారంలో రూ. 10వేలు జమ చేయాలి. ఒక్కో సందర్భంలో ఒక యాప్‌లో చేసిన అప్పు తీర్చటానికి మరో యాప్ నుంచి అప్పు ఇప్పించేలా నిర్వాహకులే సహాయం చేస్తుండటం గమనార్హం.

'ఫ్యామిలీ డాక్టర్'తో

మెరుగైన వైద్య సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిల్లాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టరు విధాన కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం నంద్యాల మండలం చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లో, గోస్పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కానాల-1 సచివాలయం నందు నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా అన్ని వైద్య సేవలు అందించడం తోపాటు అత్యవసరమైన మందులను సరఫరా చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. రోగులకు చేస్తున్న 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి, రోగ నిర్ధారణ జరిగిన పేషంట్లకు వైద్యుల సలహాల మేరకు ఇస్తున్న మందుల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. మాతా శిశుమరణాలు అరికట్ట డానికి అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య కార్య కర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా కార్యకర్తలు సమన్వయంగాగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని వైద్యాధికారులకు, ఆరోగ్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.గోపాల్ తో పాటు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ - తనూజ, ఆరోగ్య కార్యకర్త- శ్యామల దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను పరిశీలిస్తున్న కలెక్టర్

మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో సామాన్యులపై ముప్పేట దాడి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైకరిపట్ల మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ అన్నారు. శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల టెండర్లు రద్దు చేయాలని, మీటర్ల ఏర్పాటు నిలిపి వేయాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీల వసూళ్లు నిలిపివేయాలని కోరారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, 200 యూనిట్ల లోపు వినియోగి ంచుకునే వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని మాట చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మాట తప్పారని అన్నారు. మోడీ ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విద్యుత్ సంస్కరణలను జగన్ ప్రభుత్వం గుడ్డిగా అమలు చేస్తుంది అని అన్నారు. ఈ సమావేశం లో సిపిఎం పట్టణ నాయకులు ఎన్. స్వాములు, ఏ. సురేంద్ర, డి. రామ్ నాయక్, షైక్ ఇస్మాయిల్, సద్దాం హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్

మెడికల్ కళాశాల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎండి మురళీధర్ రెడ్డి జిల్లా కలెక్టర్

యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల నిర్మాణ పనులు

- ఎపి ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మెడికల్ కళాశాలలో మిగిలి ఉన్న నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కళాశాల ప్రిన్సిపల్‌కు అప్పజెప్పాలని ఏపీఎం ఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో శరవేగంగా జరుగుతున్న నూతన నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని మెడికల్ విద్యార్థులకు అవసరమయ్యే సదుపాయాలను దగ్గరుండి ఏర్పాటు చేసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జి. స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్‌లను ఆదేశించారు. జూలై ఒకటో తారీకు లోపల ప్రిన్సిపల్ ఛాంబర్‌ను సిద్ధం చేసుకుని అక్కడే ఉండి విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు అవసరమయ్యే ప్రయోగశాలలు, తరగతి గదులపై శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను సూచించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్లలో జరుగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి జూలై 30 వ తేదీలోగా పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసేలా శ్రద్ధ తీసుకోవాలని ఎస్ ఈ టి కష్ణారెడ్డి, ఈఈ శ్రీనివాసులు రెడ్డిని వారు ఆదేశించారు. సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు ప్రసాదరావు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వారి వెంట ఉన్నారు.

875 ఎకరాల్లో నేలకొరిగిన అరటి

- రూ.8 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా
- ఎన్యూమరేషన్ ప్రారంభించినట్లు ఉద్యాన అధికారుల వెల్లడి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో బుధవారం వీచిన గాలి వానకు అరటి తోట నేలకొరిగి పంట అంత నేల మట్టం అయి రైతన్న తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. అందులో భాగంగా అధికంగా మహానంది మండలంలోని గాజులపల్లి, తిమ్మాపురం, అల్లినగరం, బుక్కాపురం, గోపవరం, కృష్ణనంది అరటి పంట బాగా దెబ్బతిన్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తెలిపారు. దాదాపు 875 ఎకరాలలో రూ.8 కోట్లు మేర నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించాలని ఉద్యాన సహాయకులను ఆదేశించినట్లు ఆయన ప్రజాశక్తితో వెల్లడించారు. అరటి పంట నష్టంపై త్వరలోనే సమగ్ర నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభు త్వానికి నివేదికలు పంపుతామని ఆయన పేర్కొన్నారు. నేలకొరిగిన అరటి పంటలను బాధిత రైతులతో కలిసి పరిశీలించినట్లు డిహెచ్‌ఓ నాగరాజు తెలిపారు.

నేలకొరిగిన అరటి పంట

మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : టిడిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోనికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ నియోజకవర్గ చర్చా వేదిక కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోతో వైసిపి నాయకుల వెన్నులో భయం పుట్టిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద్యాల రామేశ్వర రెడ్డి, ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరమణ నాయక్ ,టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, బీసీ సెల్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **డోన్:** అభివృద్ధి ముసుగులో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతు న్నాడని టిడిపి డోన్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఆరోపించారు. బినామీ కాంట్రాక్టర్లను అడ్డంపెట్టుకుని నిధులు కాజేస్తున్నాడని ఆయన అన్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం ఆవరణంలో భవిష్యత్తుకు గ్యారంటీ డోన్ నియోజకవర్గ చర్చ వేదిక కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అబిరెడ్డి పల్లె చెరువు పనుల్లో రూ. 10 కోట్ల నిధులు బినామీ కాంట్రాక్టర్ల ద్వారా నిధులు స్వాహా చేశారని ఆరోపించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ మంత్రి బుగ్గన టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. అనంతరం టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి పరిశీలకలు కాటమయ్య,టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎం మురళీకృష్ణ గౌడ్,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి విజయ భట్టు,టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి,డోన్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య,బెతంచర్ల మండల పార్టీ అధ్యక్షులు ఎల్లనాగయ్య,టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని శ్రీశైల నియోజవర్గ మాజీశాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ అనే ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం సందేశాన్ని తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మురళి, నియోజవర్గ టిడిపి సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, శ్రీశైల దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరాం రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** నియోజకవర్గంలోని అల్లూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేస్తామని తెలిపారు. అనంతరం టిడిపి మేనిఫెస్టో కరపత్రా లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయ సూర్య, నియోజకవర్గ అబ్జర్వర్ దేవెళ్ళ మురళి, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఎంఆర్ఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోనీ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డిఓ శ్రీనివాసులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. స్పందనలో వచ్చిన అర్జీలు అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై తహసిల్దార్ హరినాథరావును అడిగి తెలుసుకున్నారు. స్పందనలో వచ్చిన అర్జీల పట్ల వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకానికి సంబంధించి జరిపిన భూ సర్వేలో సర్వేయర్లతో సమీక్షించారు. గృహ హక్కు యజమానుల పత్రాలను త్వరగా సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు చేపట్టాలని సర్వేయర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

అరటి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - మహానంది

గత మూడు రోజుల క్రితం వీచిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని గ్రామాల్లో నష్టపోయిన రైతులతో కలిసి అరటి పంట పొలాలను పరిశీలించారు. నష్టపోయిన పంట వివరాలను రైతులను అడిగి తెలుసుకుని, ఈ నష్టాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా పోరాడుతామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు రైతుల పంట నష్టం పరిశీలించి రైతులకు సత్వరమే నష్ట పరిహారం అందేలా టిడిపి పార్టీ తరుపున పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు, దేవస్థానం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాద్ రావు, హరినంద్ర ప్రసాద్, మా రెడ్డి సుబ్రమణ్యం, నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, ఆర్‌బిఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం బాష, కార్ల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మితంగా క్రిమిసంహారక మందులు వినియోగించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి పగిడ్యాల

వ్యవసాయ అధికారుల సలహ మేరకే పంట పొలాలకు సహకార మందులు వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి టి మోహన్ రావు రైతులకు సూచించారు. శుక్రవారం పగిడ్యాల వ్యవసాయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ మాట్లాడారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించకుండా అధికంగా ఎరువులు, క్రిమి సహారక మందులు వినియోగించడం వలన నేలలో సత్తువ శాతం తగ్గిపోయి పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి ఎరువులు క్రిమి సహకార మందులు వినియోగిస్తే నేల బలంగాను ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా సాగు చేసిన పంటలు దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఖరీఫ్ కు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు. నానో యూరియా, నానో డీఏపీ రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని రైతులకు తెలిపారు. రైతులు సాగు చేసే పంటలను ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పంట ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన , పండి పంటకు మద్దతు ధర , పంట బీమా తో పాటు రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. నమోదు చేసుకోకపోతే ఎలాంటి పథకాలు అందే అవకాశం లేదన్నారు. మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ మాట్లాడుతూ 180 టన్నుల పరిమాణం గల ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. 3485 మంది రైతులకు ఖరీఫ్ పెట్టుబడి సహాయం కింద రూ 1.91 కోట్ల రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి టి మోహన్ రావు పగిడ్యాల 2 రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయక అధికారులు, ఉద్యాన సహాయ అధికారులు అబ్దుల్, వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు

విద్యా కానుక కిట్ల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ విద్యా సంవత్సరం ప్రారంభ మయ్యేలోపు పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్య కానుక కిట్లను పంపిణీ చేసేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిల్లాని సామూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్పిజి కాలేజీలోని మండల స్టాక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూన్ 12 తేదీ లోగా అన్ని పాఠశాలలకు విద్యా కానుక కిట్లను సరఫరా చేయాలన్నారు. అన్ని మండల స్టాక్ పాయింట్లు తనిఖీ చేసి సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిఇఓ అనూరాధ, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారిని లలితను కలెక్టర్ ఆదేశించారు.

జగనన్న కిట్లును పరిశీలిస్తున్న కలెక్టర్

పన్నుల వసూళ్లలో అగ్రస్థానంలో నిలపాలి : ఆర్‌ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాబోయో కాలంలో మున్సిపాలిటీ పరిధిలో రెవిన్యూ పన్నుల వసూళ్ల లో నంద్యాల మున్సిపాలిటీని ఏపీలో అగ్రస్థానంలో నిలపాలని ఆర్‌ఓ వర ప్రసాద్ అన్నారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న వరప్రసాద్ ప్రమోషన్‌పై సాధారణ బదిలీల్లో భాగంగా ఎమ్మిగనూరు మేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సచివాల యంలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఆర్‌ఓ వరప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో రెవిన్యూ వసూళ్లలో అందరి సహకారంతోనే రాష్ట్రంలో అయిదవ స్థానంలో నిలిచామన్నారు. రాబోయో కాలంలోనూ ఇలాగే సమిష్టిగా కృషి చేసి పన్నుల వసూళ్లలో నంద్యాలను అగ్రస్థానంలో నిలపాలన్నారు. విధి నిర్వహణలో ఏమైనా ఉద్యోగుల మనస్సులు నొప్పించేలా మాట్లాడింటే తనను మన్నించాలన్నారు. కేవలం విధుల సంబంధించి మాత్రమే వ్యవహరించాము తప్ప వ్యక్తిగతంగా ఎవ్వరిని ఇబ్బందికి గురి చేయాలని వ్యవహరించమని తోటి ఉద్యోగులు అర్థం చేసుకోగలరని ఆయన అన్నారు.ప్రతి సచివాలయం సిబ్బంది, మున్సిపల్ రెవిన్యూ సిబ్బంది సమన్వయంతో పని చేసి పన్నులు వసూళ్లలో నంద్యాల కు పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్‌ఓకు సన్మానం

మున్సిపల్ రెవిన్యూ అధికారి నిజాయితీకి మారు పేరని, అలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పన్నులు వసూళ్ళల్లో తాను చరగని ముద్ర వేసుకున్నారని రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు దస్తగిరి,సభ్యులు ఉస్మాన్ భాషలు అన్నారు. బదిలీ పై ఎమ్మిగనూరు మున్సిపాలిటీ మేనేజర్‌గా వెళుతున్న నంద్యాల మున్సిపల్ రెవిన్యూ అధికారి వర ప్రసాద్‌ను శుక్రవారం ఆయన ఛాంబర్‌లో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దస్తగిరి, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషలు ఘనంగా సన్మానించారు.

ఆర్‌ఓ వర ప్రసాద్‌ను సన్మానిస్తున్న రెవిన్యూ సిబ్బంది తదితరులు

ముంపు రైతులకు న్యాయం చేస్తాం

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి - కొత్తపల్లి

శ్రీశైలం జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం మండలంలోని కొక్కె రంచ గ్రామంలో ఉన్న నీటి ముంపు రైతులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలాశయం నిర్మాణంలో గ్రామానికి చెందిన 331 మంది రైతులు భూములు కోల్పోవడం జరిగిందన్నారు. వారిలో గతంలో కొంతమందికి నష్టపరిహారం అందకపోవడంతో కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వారి సమస్యను గుర్తించి లోకాదలత్ ద్వారా పరిష్కారం చేసేందు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పిఓఎల్ ఆర్ డి టి పెద్దన్న, ఆర్ఐ జహంగీర్ భాష, విఆర్‌ఓ బాబుమియా, రామసుబ్బయ్య, రైతులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం : ఎస్‌టియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉపాధ్యాయుల సమస్యలపైన ఎస్టీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందని రాష్ట్ర సహాధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకష్ణ లు అన్నారు. శుక్రవారం ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు 77వ ఎస్టీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అజాం బేగ్ అధ్యక్షతన సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయు సంఘ నాయకులు ఉద్యమాల ద్వారా పెరివిజన్ కమిషన్ ఏర్పటు మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, ప్రెంటిస్ విధానం రద్దు వంటి ఎన్నో సమస్యలు పరిష్కరించారు అన్నారు. అదేవిధంగా సంఘ సీనియర్ నాయకులు సుబ్బారాయుడు, జయప్రకాష్, తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, బంగారు రెడ్డి, ఖాదర్ వలి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస రెడ్డి లను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి,ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగేంద్రకుమార్,నరసింహారావు,శ్రీనివాస రావు,రంగస్వామి, సోమ య్య డోన్ శ్రీనివాసులు వై. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఎస్‌టియు ఎంతో కృషి చేసిందని ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్ పేర్కొన్నారు. స్థానిక ప్యాపిలి మండల ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయు 77వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఎస్టీయు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్టీయు నాయకులు చిన్నపరెడ్డి,హాజీ మస్తాన్ ,హాజీ మస్తాన్ వలి,ఓబులేసు,విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్టీ యూ నాయకులు

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

ఆర్ జె ఆర్ ఆసుపత్రి ని ప్రారంభిస్తున్న డా లిఖిత

దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్‌జెఆర్ హెర్బల్ హాస్పిటల్‌లో వైద్యం : డాక్టర్ లిఖిత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దీర్ఘకాలిక మొండి వ్యాధులకు ఆర్.జె.ఆర్. హెర్బల్ హాస్పిటల్‌లో పరిష్కారం చూపడం జరుగుతుందని ఆర్.జె.ఆర్. హెర్బల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ లిఖిత తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా పద్మావతి నగర్ రోడ్డులో నూతనంగా ఆర్.జె.ఆర్. హెర్బల్ హాస్పిటల్ ప్రారంభించారు. నాలుగు తరాలుగా అనేక రకాల దీర్ఘకాలిక మొండి వ్యాధులకు శాశ్వత పరిష్కారం ఆర్‌జేఆర్ హాస్పిటల్‌లో లభిస్తుందని డాక్టర్ లిఖిత తెలిపారు. ఆర్థరైటిస్ కండిషన్, దీర్ఘకాలిక మోకాళ్ళ నొప్పులు స్పాండిలోసిస్,సొరియాసిస్, థైరాయిడ్,బీపీ, షుగర్ మరెన్నో చర్మరోగాలకు మొండి రోగాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందని కావున నంద్యాల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ మా సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూరు

నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రస్తుతం ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో సద్వినియోపరచుకోవాలని శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శిల్పా చక్రపాణి సౌజన్యంతో నిర్వహించిన భారీ స్థాయి జాబ్ మేళాకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలంలో నియోజకవర్గంలో ఇప్పటివరకు మూడు సార్లు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించామని ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలయ్య, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, పువ్వాడి భాస్కర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి సొంత ఖర్చులతో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, పట్టణ కౌన్సిలర్లు విజయ్ చౌదరి, మారుబోతుల విజయ, సుల్తాన్, ప్రకాష్, రంగస్వామి, బోయ లక్ష్మమ్మ, పాణ్యం పార్వతి, బోయ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

పరిపాలనాధికారిగా భరణి కుమారి

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారిగా భరణి కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ సాధారణ బదిలీలలో భాగంగా గడివేముల మండల పరిషత్ కార్యాలయా నికి బదిలీ అయ్యారు. వెలుగోడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భరణి కుమారి పదోన్నతి పొంది చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె అందరికి అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని తెలిపారు.

త్వరలో మసీదులకు మహర్దశ

- వైసిపి మైనారిటీ సెల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు అబుబక్కర్

ప్రజాశక్తి - నందికొట్కూరు

అన్ని మసీదులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ముందడుగులు వేస్తుందని వైఎస్సార్సీపీ మైనారిటీ సెల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు అబుబక్కర్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని మసీదులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నివేదికలు సిద్ధం చేసి పంపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినందున శుక్రవారం పట్టణంలోని కొన్ని మసీదులను సందర్శించి నివేదికలు తయారు చేస్తున్నామని ఇందులో భాగంగా విద్యానగర్‌లోని ఆయేషా మసీదులో వజుఖానా, ప్రహరీ గోడ, కంపౌండులో బండపరువు, నీటి పైపులైను అవసరమని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. అలాగే ప్రతి రోజు మసీదులను సందర్శించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నివేదికలు తయారు చెయ్యడం ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రహం, అబ్దుల్ రహిమాన్, మసీదు పెద్దలు మహబూబ్ బాషా, సలాంమియ్యా, ఖలీల్అహ్మద్, మాబూ, అక్బర్ బాషా, సలీం బాషా తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌లో ముస్లింలతో మాట్లాడుతున్న అబుబక్కర్

శ్మశాన ప్రహరీకి భూమి పూజ

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూర్ పట్టణం లోని హిందూ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శుక్రవారం నాడు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గురు మఠానికి చెందిన వారు హిందూ స్మశాన వాటికకు నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రావు, చైర్మన్ డాక్టర్ ఆసియా, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు శ్రీశైల మండల అధ్యక్షులు కార్యదర్శులు దర్శనం నాగరాజు, ఎం చిన్న మారన్న, సహాయ కార్యదర్శి మల్లికార్జునలు అన్నారు. శుక్రవారం నాడు సున్నిపెంట గ్రామంలో వారు మాట్లాడుతూ రెగ్యులరైజేషన్‌కు కటఫ్ డేట్‌ను 2022 డిశంబర్ 31 నాటికి పరిగణించాలన్నారు. ఆప్కాస్ ద్వారా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్‌లోకి మార్చి, కార్పొరేషన్‌లో రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే సౌకర్యాలు, వేతనాలు అమలు చెయ్యాలన్నారు. కనీస వేతనం రూ.20 వేలు అమలు చేయాలన్నారు.

మహానందీశుని హుండీ ఆదాయం రూ.31.64 లక్షలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు శుక్రవారం నాడు నిర్వహించగా దేవస్థానానికి రూ.31,64,253 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల్లో భక్తులు 31 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని అభిషేక మండపంలో సిబ్బంది, సేవకులతో లెక్కించామన్నారు. ఇందులో స్వామి, అమ్మవారి ఆలయా లలోని హుండీలతోపాటు ఇతర హుండీలను లెక్కింపు నిర్వహించగా రూ.31,64,253 లక్షలు వచ్చిందని అన్నారు.ఉభయ దేవాలయాల ద్వారా రూ.31,7,168, అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.37,265 వేలు,గోసంరక్షణ రూ.19,820 వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో దేవాదాయ శాఖ తరుపున నంద్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ శశి కుమార్,ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ పర్యవేక్షకులు ఓ.వేంకటే శ్వరుడు, కె శ్రీధర్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు డి .రంగన్న, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

హుండి లెక్కిస్తున్న దృశ్యం

అహోబిలేశుని దర్శించుకున్న ఎవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ, దిగువ అహోబిలాలలో కొలువైన జ్వాల లక్ష్మీనరసింహస్వామి, ప్రహ్లాద వరద స్వాములను, అమ్మవార్లను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఏవి సుబ్బారెడ్డికి స్వాగతం పలికి ఆయన గోత్రనామాలతో ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను ఏవి సుబ్బారెడ్డికి అందజేశారు. ఏవి సుబ్బారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

దర్శనానికి వస్తున్న ఏవి సుబ్బారెడ్డి

కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

ప్రజాశక్తి - పాములపాడు

కడపునొప్పి తాళలేక మండలంలోని ఇస్కాల గ్రామానికి చెందిన హిరణ కుమార్ (22) అనే యువకుడు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పాములపాడు ఎస్సై అశోక్ తెలిపిన వివరాల మేరకు హిరణ కుమార్‌కు రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పి ఉండడంతో తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2.00 గంటల ప్రాంతంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి పుష్పావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

అరటి పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - మహానంది

మండలంలో కురిసిన వర్షం తీవ్రమైన గాలి వల్ల నష్టపోయిన అరటి సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యానవన అధికారులు పంట నష్టపోయిన గ్రామాల్లో పర్యటించి, రైతాంగాన్ని ఆదుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, సిపిఎం గాజులపల్లి శాఖ నాయకులు మద్దిలేటి, కోటికొండ బాష, రమణ, సుబ్బరాయుడు తదితరులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిశీలించి వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖల ద్వారా పంట నష్టాన్ని అంచనా వేయించాలని, వాస్తవంగా పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, పంటల బీమా వర్తింపజేయాలని కోరారు. అలాగే బసవపురం గ్రామంలో వర్షం వల్ల ఇంటి మెత్తు పూర్తిగా కూలిపోయి పూర్తిగా నష్టపోయిన జ్యోతుల రంగస్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామసుబ్బయ్యను అరెస్టు చేయాలి

- ఎపి గిరిజన సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూరు

వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామసుబ్బయ్యను వెంటనే అరెస్టు చేసి డైరెక్టర్ పదవి నుంచి తొలగించాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, ఆత్మకూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి శ్రీనివాసులు నాయక్, వెంకట శివ నాయక్, వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నాడు వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనులపై హత్యలు మానభంగాలు లైంగిక దాడులు మహిళలపై వేధింపులు భూ కబ్జాలు పెరిగిపోయాయన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన రామసుబ్బయ్య పదవి చేపట్టినప్పటి నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి అనేకమందిని మోసం చేయడం, మహిళలను లైంగికంగా వేధిస్తుండడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. పోలీసులు స్పందించి రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌ను వెంటనే అరెస్టు చేయాలని లేనిపక్షంలో ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసేందుకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాల నియంతృత్వ, మతోన్మాద, అవినీతి, మోస పూరిత ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వం మెడలు వచ్చేందుకు సిపిఐ పోరాటాలు చేసేందుకు సన్నద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల. నాగేశ్వరావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సిపిఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మోట రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రాకముందు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి అవకాశం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి ఆదుకుంటామని చెప్పి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు బిజెపి సిద్ధమైన తరుణంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేటి వరకు ఆందోళన నిర్వహిస్తున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 11వ తేదీ హోంమంత్రి అమిత్ షా విశాఖ పట్టణానికి వస్తున్న సందర్భంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కేంద్రాలలో నిరసనల ను తెలియజేసేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై మెతకవేకరి అనుసరిస్తున్నారని అన్నారు. నంద్యాల జిల్లా స్థాయిలో స్థానిక సమస్యాలపై ప్రజా పోరాటాల ద్వారా సిపిఐ, ప్రజా సంఘాలను బలపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫకృద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కె.రాధాకృష్ణ, ప్రసాద్, సుగుణమ్మ, భాస్కర్, ధనుంజయుడు పాల్గొన్నారు.

అరటి రైతులను ఆదుకుంటాం : శిల్పా

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని తిమ్మాపురం,బుక్కాపురం, గోపవరం గ్రామంలలో గాలివాన బీభత్సముతో నష్టపోయిన అరటి తోట రైతులను ఆదుకుంటామని శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజుతో కలిసి నష్టపోయిన రైతుల అరటి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా నష్టపోయిన రైతు లను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహకారాలు అందే విధంగా ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది మండల నాయకులు వొంటెద్దు వీరా రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శరభారెడ్డి, ఆయా గ్రామల రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న శిల్పా

శ్రీ సాయిరాం విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి : ఐసా

ప్రజాశక్తి - నందికొట్కూరు

శ్రీ సాయిరాం ఇంటర్, డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని జూనియర్ కాలేజీ ఆవరణంలో ఐసా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున పాల్గొని మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలోని శ్రీ సాయిరాం ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యా ప్రమాణాలు పాటించకుండా కనీస మౌలిక వసతులు లేకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఆర్ఐఓ, యూనివర్సిటీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. శ్రీ సాయిరాం కాలేజ్ గుర్తింపు రద్దు చేయకపోతే ఆర్ఐఓ కార్యాలయం యూనివర్సిటీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసా నగర నాయకులు అఖిల్,ప్రవీణ్, సాయి,తేజ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యా పక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులకు రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీజీ చేసి సబ్జెక్టులో 50 శాతం మార్కులు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈనెల 13వ తేదీ లోపు దరఖాస్తులు కళాశాలలో ఇవ్వాలన్నారు. 14వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

లివర్ బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-డోన్

లివర్ బాధితురాలికి రూ.50,000 ఆర్థిక సాయం అందించినట్లు చేయూత ట్రస్టు వ్యవస్థాపకుడు రామానాయుడు తెలిపారు. శుక్రవారం డోన్ పట్టణంలోని టీచర్స్ కాలినీకి చెందిన 23 సంవత్సరాల అంజలి చాలా కాలంగా లివర్ సమస్యతో బాధ పడుతోందని తెలిసి నగదును అందజేసిన్నట్లు తెలిపారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామానాయుడు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి అంజలి చికిత్సకు సాయం చేయాలని, అంజలి మేనమామ బాలాజీ సెల్ నంబర్ 9885452353కి సంప్రదించాలని దాతలకు తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా అంజలి,తల్లి రాధమ్మ చేయూత ట్రస్టు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ట్రెజరర్ శ్రీనివాసులు,చేయూత స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు టైలర్ బాషా,గుర్రం మధు,జయన్న,అశోక్,రమేశ్,తాయన్న తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై జాప్యం తగదు

ప్రజాశక్తి - బేతంచెర్ల

దశాబ్దాల కాలంగా సంచార జీవితలు గడుపుతూ జీవిస్తున్న వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై పాలక ప్రభుత్వాలు జాప్యం చేయడం తగదని వడ్డెర సేవా సంఘం జాతీయ నాయకులు శరాబంది రాజు, నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు చల్లా మద్దిలేటి అన్నారు. బేతంచర్ల పట్టణంలోని స్థానిక కార్యాలయం నందు బేతంచెర్ల మండల అధ్యక్షుడు మద్దిలేటి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ నాయకులు సరాబంది రాజు, ఓసిసి నెంబర్ కోవెలకుంట్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి వడ్డెర కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో పాలక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు లంక సుబ్బరాయుడు, మక్కల సుబ్బరాయుడు, చల్లా మద్దిలేటి, మధు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

గర్భిణులకు కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు ఉన్నాయని వాటిని వినియోగించుకొని సద్వినియో గం చేసుకోవాలని ఆళ్లగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు వర్షిని అన్నారు. శుక్రవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 10 వార్డు సచివాలయంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, ఫార్మసిస్టు సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

చిన్నారులు చిన్నప్పటినుంచి చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనపరచి సెల్ ఫోన్ వద్దు క్రీడలు ముద్దు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సయ్యద్ మీర్, కౌన్సిలర్ విజయ చౌదరి సుల్తాన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వేసవికాల క్రికెట్ క్రీడ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడలు ఆడడం అలవర్చుకోవాలని క్రీడలతోనే చిన్నారులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యం ఉంటారన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఉన్న క్రీడాకారుల అభివృద్ధి కోసం క్రీడారంగానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్ని విధాల ఆదుకోవడంతోపాటు క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కీర్తిశేషులు క్రీడా దాత పాండురంగ చౌదరి క్రీడాకారుల కోసం ఎనలేని సేవలు అందించారన్నారు. అనంతరం క్రికెట్ క్రీడలో గెలుపొందిన మొదటి జట్టు లోకల్ బాయ్స్ టీంకు, రెండవ జట్టు రవితేజ టీంకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు ఏఎండి రఫీ, రాఘవ, క్రీడాకారులు పాల్గొన్నారు.

తప్పుడు మస్టర్లు నమోదు చేస్తే చర్యలు: ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

పనికి హాజరుకాని కూలీల పేర్లు మస్టర్లు నమోదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటరమణ ఉపాధి సిబ్బందికి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. పనికి హాజరయ్యే కూలీల పేర్లు మాత్రమే మాస్టర్లో నమోదు చేయాలని అలా కాకుండా హాజరు గాని వారి పేర్లు నమోదు చేస్తే కఠిన చర్యలు తప్పమన్నారు. పండ్లు, పూల తోటలు నాటుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. ఏపీవో మద్దిలేటి, టిఏ శ్రీకాంత్ , నీటిలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న వ్యవసాయ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు వెంటనే పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలిపారు. రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచాలనే రైతు భరోసా కేంద్ర సిబ్బందికి సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి వెంకటనారాయణ, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముస్లిం పెద్దలకు సన్మానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణం నుండి శుక్రవారం హజ్ యాత్రకు బయలుదేరిన హాజీ మహబూబ్ బాషా, జమాల్ బాషాలతో పాటు మరో ముగ్గురిని స్థానిక ఈద్గా మసీదులో ముస్లిం సోదరులు గజమాలతో ఘనంగా సత్కరించారు. పట్టణానికి చెందిన తేలి మాబాష, ఫక్రుద్దీన్, మునీర్, మదీనా రఫీ, జాబుల పవన్, హుస్సేని బృందం హజ్ యాత్ర వెళ్లే వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం ప్రకారం ప్రతి ముస్లిం నిర్వర్తించాల్సిన ఐదు బాధ్యతల్లో మక్కా యాత్ర ఒకటన్నారు. కల్మ, రోజా, నమాజ్, జకాత్ అనేవి మిగిలిన నాలుగు భాద్యతలుగా భావిస్తారనీ వారు తెలిపారు.

గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల మండల పరిధిలోని కనుమ కింది కొట్టాల గ్రామం సమీపంలో దాదాపు 45 నుండి 50 సంవత్సరాల లోపు వయసు కలిగిన గుర్తు తెలియని మహిళ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం నాడు చోటుచేసుకుంది. మృతి చెందిన మహిళ గీతలతో కూడిన పసుపు రంగు చీరలు ధరించి, చామన ఛాయా రంగు కలిగిన చర్మం కలిగినది. మృతురాలి పూర్తి వివరాలను ఏఎస్ఐ లింగమయ్య సంఘటన జరిగిన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకొనిపూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

నేటి నుండి చాగలమర్రిలో గడపగడపకు..

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో శనివారం నుండి ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసీపీ రాష్ట మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం స్థానిక వైసీపీ పట్టణ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 10వ తేది సాయంత్రం స్థానిక 1వ వార్డు నుంచి ప్రారంభిస్తారన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించడం జరుగుతుందన్నారు. ఏవైన సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళితే అక్కడికక్కడే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటారని వారు వివరించారు. ఈ గడపగడపకు కార్యక్రమం లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక రామకష్ణ పిజి, డిగ్రీ కాలేజీలో జరుగుతున్న ఎపి రాష్ట్ర స్థాయి అండర్ 19 స్టేట్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరాయి. టోర్నమెంట్ ఆర్గనైజర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ 4వ రౌండ్ ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవివి శర్మ, ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు చే ప్రారంభి ంచడం జరిగిందన్నారు. 3వ రౌండ్ ముగిసే సమయానికి నంద్యాలకు చెందిన హర్షవర్ధన్ 3/3పాయింట్లు సాధించి ముందంజలో ఉన్నారని తెలిపారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన రెండోవ ఆదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

IP. No. 1/ 2023,

వజ్రాల రామచంద్రారెడ్డి. ...పిటిషనర్

వర్సెస్

గోపిరెడ్డి నాగేశ్వర రెడ్డి & ఇతరులు. ...రెస్పాండెంట్స్

R 10:

పి.సురేష్ S/O. పి.వెంకటేశ్వర్లు వయసు 40 సం॥, హిందూ, బొమ్మల అంగడి, ఏపీ.ఎస్.ఆర్టీసీ, కర్నూల్ టౌన్, కర్నూలు జిల్లా.

R 11:

ఏ.ప్రతాప్ నాగరాజు తండ్రి ఏ.కృష్ణమూర్తి వయసు 45 సం॥, హిందూ, P.K.M షాప్, షాప్ నంబర్ 24, మార్కెట్ యార్డ్ ఎదురుగా, కర్నూలు బస్టాండ్, కర్నూలు టౌన్, కర్నూలు జిల్లా.

R10 & R11 ప్రతివాదులకు నోటీసు ప్రకటన

పై I.P దావా నందు పిటిషనర్ రెస్పాండెంట్స్ పైన దావా దాఖలు చేసి ఉన్నాడు. పై I.P దావయందు పిటీషనర్, ప్రతివాదులైన R10 & R11 లకు పోస్టు ద్వారా కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై తేదీన 20-6-2023న వాయిదాకు ఉ.10-30 గంటలకు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేనియెడల మీ అంతటా పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 20-6-2023

ఇట్లు
P.విజయ్ కుమార్,
అడ్వకేట్, నంద్యాల.
సెల్.నెం. 9494163826